**Appendix 10 : Informed Consent Form in Telugu – Control / Patient/ Relative**

## కంట్రోల్స్ కొరకు సమాచార అంగీకార పత్రం

మూల కణాలను ఉపయోగించి మెదడుకు కలిగే వైకల్యాలను త్వరితగతిన పరిశోధించు

కార్యక్రమం: వైద్య చికిత్సను మరియు మౌలిక విజ్ఞానశాస్త్రాన్ని అనుసంధానం చేసే కేంద్రం.

**నమస్కారం......**

**పరిచయం/ఉపోద్ఘాతం**

పరిశోధనాత్మకంగా నిర్వహించబోతున్న అధ్యయనంలో పాలుపంచుకోవడానికి మిమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించాం. పరిశోధనలో పాల్గొనాలని నిర్ణయించుకోవడానికి ముందుగా ఈ అధ్యయనం తీరుతెన్నుల గురించి మీరు తెలుసుకోవడం ముఖ్యం. వీలయినంత సమయం తీసుకుని క్రింద పొందుపరిచిన సమాచారాన్ని క్షుణ్ణంగా చదివి, దీని గురించి కుదిరితే ఇతరులతో కూడా చర్చించండి. ఇచ్చిన సమాచారంలో మీకేపైనా సందేహాలున్నా లేదా అదనంగా ఇంకేదైనా సమాచారం అవసరం అనిపించినా మమ్మల్ని సంప్రదించండి. బాగా ఆలోచించుకుని మీరు ఈ అధ్యయనంలో పాల్గొనాలా వద్దా అనేది నిర్ణయించుకోండి.

## అధ్యయనం ఉద్దేశం ఏమిటి?

మెదడును మరియు ప్రవర్తనను ప్రభావితం చేసే చాలా పరిస్థితులు కుటుంబ సభ్యులకు కూడా సంక్రమిస్తా యి. జన్యు భేదాల వల్ల అవి ఏ ర్పడతాయి లేదా జన్యు భేదాలతో వాటికి సంబంధం ఉంటుంది. ఈ విధానాన్ని మనం మరింత క్ల ష్టంగా అర్థం చేసుకోవడం అవసరం. ర కరకాల సమాచారాలను ఉపయోగించుకుని (ఉదా: పూర్తి జీవిత చరిత్ర, ఇంటర్వ్యూలు, జీవరసాయన పరీక్షలు, మ్ఆర్ఐ, జన్యు పరీక్షలు మరియు పరిశోధనలు మొదలైనవి), ఈ పరిశోధన కృషిని మేం ముందుకు తీసుకెళ్ళగలం.

కాలక్రమేణా చాలా రకాల పరిస్థితులు రూపుదిద్దుకుంటూ ఉంటాయి, అవి మారుతూ ఉంటాయి. రాబేయే రోజుల్లో ఉండే అవసరాల కోసం మేం రక్త నమూనాలను నిలువ చేయాలనుకుంటున్నాం. ఈ రక్త కణాలు అందుబాటులో ఉంటే భవిష్యత్తులో రోగాల మూలాలను మ రియు పురోగతిని అర్థం చేసుకోవడానికి ముఖ్యమైన వనరులుగా ఉపయోగపడతాయి. మేలైన చికిత్సా విధానాలు కనుగ ొనడానికి సహాయపడతాయి. ప్రస్తుతానికి రక్తకణాల్ని ఇండ్యూస్డ్ ప్లూరీ-పోటెంట్ స్టెమ్(ఐపీ స్) కణాలుగా మారుస్తారు. అవి నాడీ కణాలతో సహా శరీరంలోని వివిధకణాలుగా మార్పు చెందగలవు. ఈ ఐపీ స్ కణాలు చాలా కాలం జీవిస్తాయి. అంటే అవి పెద్ద మొత్తంలో పెరిగి చాలా రకాల అధ్యయనాలకు ఉపయోగపడతాయి. మొత్తం మీద దీని ద్వారా శాస్త్రవేత్తలు మెదడు సంబంధింత రోగ ాలకు ప్రయోగశాలలోనే ముఖ్యమైన కారణాల నమూనాలను తయారుచేసుకోగలుగుతారు.

ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశం ఏంటంటే పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని(వైద్య, జీవరసాయనన మ రియు ఇమేజింగ్) సేకరించడం, అలాగే ఈ వ్యాధి లక్షణాలు ఉన్నవాళ్ళు/వ్యాధి లక్షణాల ప్రమాదం పొంచి ఉన్న వాళ్ళ దగ్గర్నుంచి ఐపీఎస్ కణాలను స్థిరపరడం. ఈ పరిశోధనలో ఉద్దేశించిన ప్రయోగాల ఫలి తాలన్నీ

ప్రస్తుతం చికిత్స చేయలేకపోతున్న జబ్బులకు చికిత్సలను అభివృద్ధి చేయడానికి అవసరమైన విజ్ఞానాన్ని అందించే అవకాశం ఉంది.

ఇది పూర్తిగా పరిశోధనకు సంబంధించిన అధ్యయనం. దీని వల్ల మీకు ప్రత్యక్షంగా ఎటువంటి ఉపయోగం ఉండదు. వెంటనే చికిత్సలు తీసుకోవడానికి ఈ పరీక్షల ఫలితాలు ఉపయోగపడక పోవచ్చు. అయినప్పటికీ మీ వైద్య అవసరాల కోసం ప్రత్యేకంగా నియమించిన బృందం ఎప్పటికప్పుడు మిమ్మల్ని పర్యవేక్షిస్తూ ఉంటుంది. మీ చికిత్సపై ప్రభావం చూపే సమస్యలు ఉన్నట్టుగా పరీక్షల్లో తేలితే ఆ విషయం మీకు తెలియజేస్తాం.

## నన్ను ఎందుకు ఎంపిక చేసుకున్నారు?

ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిగా మిమ్మల్ని ఈ అధ్యయనంలో పాలుపంచుకోవలసిందిగా ఆహ్వానించాము.

## నేను దీనిలో పాల్గొనవలసిన అవసరం ఉందా?

అది పూర్తిగా మీ నిర్ణయం మీదనే ఆధారపడి ఉంటుంది. మీకు ఈ సమాచార పత్రాన్ని ఇస్తున్నాం. దీనిని చదివి అర్థం చేసుకోవడానికి మీకు కావలసినంత సమయం తీసుకోండి. ఆలోచించుకుని నిర్ణయం తీసుకునే ముందు ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే అడగండి. దీనిలో భాగస్వాములవుదామని మీరు  నిర్ణయించుకుంటే ఒప్పంద పత్రం మీద సంతకం చేయవలసిందిగా మిమ్మల్ని కోరతాం. సంతకం చేసిన ఒప్పంద పత్రాల్లో ఒక దానిని మీకు ఇస్తాం. దీనిలో భాగస్వాములవుదామని మీరు  నిర్ణయించుకున్న తర్వాత కూడా ఎప్పుడైనా దీని నుంచి ఎలాంటి కారణాలు చెప్పకుండా వైదొలగడానికి మీకు స్వేచ్ఛ ఉంటుంది. మీరు దీనిలో చేరకపోయినా లేదా మధ్యలో వైదొలిగినా మీ రోజువారీ ఆరోగ్య పరిరక్షణపై ఇక్కడ గానీ మరోచోట గానీ దాని ప్రభావం ఏ మాత్రం ఉండదు. సహేతుకమైన ప్రయాణ చార్జీలు మొత్తం స్థానకంగా చేసిన ఏర్పాట్ల ద్వారా తిరిగి చెల్లించబడును.

## నేను దీనిలో పొల్గొంటే నాకు ఏం జరుగుతుంది?

మీకు పూర్తి సమాచారం సమర్పించి అలాగే సమాచార ఒప్పంద పత్రం మీకు అందజేసిన తర్వాత ఇంటర్వ్యూలు, పరీక్షలు మరియు రక్త నమూనాలు ఇవ్వడం కోసం మిమ్మల్ని ఆసుపత్రికి రావల్సిందిగా కోరతాము.

నిర్ధారణల్లో భాగంగా ఇంటర్వ్యూ, మ్యాగ్నటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్(ఎమ్ఆర్ఐ) మరియు ఎలక్ట్రోసైకలాజికల్ నిర్ధారణలు జరుగుతాయి.

<u>వైద్యపరమైన ఇంటర్వ్యూ</u>

ఇంటర్వ్యూలో భాగంగా మీకు ఉన్న లేదా ఉందనుకుంటున్న మానసికపరమైన లేదా నాడీ సంబంధమైన జబ్బుల గురించి ప్రశ్నలను మేము అడుగుతాము. మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉన్న ఇతర జబ్బుల గురించి కూడా మేం తెలుసుకుంటాం. అలాగే ప్రస్తుతం మీ ఆలోచనలు, మీ భావనల గురించి తెలుసుకుంటాం. ఈ ఇంటర్వ్యూలకు కొంత సమయం కేటాయించాల్సి రావచ్చు. అలాగే వీటిలో వ్యక్తగత విషయాలకు సంబంధించిన

ప్రశ్నకైనా సమాధానం చెప్పకుండా తిరస్కరించవచ్చు. మీకు చికిత్స చేస్తున్న వైద్యులతో కూడా మేం మాట్లాడతాము. అలాగే వారి దగ్గర్నుంచి మీకు సంబంధించిన వైద్యపరమైన నివేదికలను సేకరిస్తాం కూడా.

ఈ ఇంటర్వ్యూలకు మరియు నిర్ధారణ పరీక్షలకు మూడు నుంచి ఆరు గంటల సమయం పడుతుంది. ఈ నిర్ధారణ పరీక్షల్లో ఉండేవి:

<u>ఎమ్ఆర్ఐ</u>

మీ మెదడు యొక్క ఆకృతి మరియు పనితీరును గురించి ఎమ్ఆర్ఐ ద్వారా పరీక్షించి తెలుసుకుంటాం. మెదడులో ఉన్న వేరు వేరు ప్రదేశాలను గమనించడానికి ఇది ఒకరకమైన ప్రతి చిత్రణ పద్ధతి. ఎమ్ఆర్ఐలో రకాలు కూడా ఉన్నాయి. అవి డిఫ్యూజన్ టెన్సార్ ఇమేజింగ్(మెదుడులోని వివిధ ప్రదేశాల మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడానికి), మ్యాగ్నటిక్ రెజోనెన్స్ స్పెక్ట్రోస్కోపీ(రసాయనాలను అర్థం చేసుకోవడానికి) మరియు ఫంక్షనల్ ఎమ్ఆర్ఐ(విశ్రాంతిలో ఉన్న మెదడు క్రియాశీలతను అర్థం చేసుకోవడానికి) కూడా నిర్వహిస్తాం. మెడికల్ రెజోనెన్స్ ఇమేజింగ్ అనేది ప్రమాదరహితమైన ప్రక్రియ, దీనిలో రేడియేషన్ కి సంబంధించిన సమస్యలు ఏమీ ఉత్పన్నం కావు. ఈ స్కానింగ్ కి 30 నిమిషాల సమయం పడుతుంది. మీరు ఈ స్కానింగ్ లో పాల్గొనే ముందుగా, ఈ ప్రక్రియ మొత్తం ఎలా జరుగుతుందో ఒకసారి మీకు చూపిస్తాము. స్కానింగ్ జరుగుతున్న సమయంలో మీరు, అక్కడ ఉన్న డాక్టరు ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చు.

<u>ఎలక్ట్రోఫిజియాలజీ</u>

మీ తలపై ఉన్న చర్మానికి అమర్చిన లక్ట్రోడుల ద్వారా మీ విద్యుత్ క్రియశీలతను కూడా మేం నమోదు చేస్తాం. లక్ట్రో న్సిఫాలగ్రఫీ(ఈఈజీ)ని ఉపయోగించి చేసే లక్ట్రోఫిజియలాజికల్ పరిశోధనలను అధ్యయనం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే కంటి కదలికలను గుర్తించడానికి మరియు ఫంక్షనల్ నియర్ ఇన్ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ( ఫ్ న్ఐఆర్ స్) కి కూడా ఉపయోగ పడుతుంది. ఈఈజీ జరుగుతున్న సమయంలో చిన్న లక్ట్రోడులు/లైట్లను మరియు లైట్ డిటెక్టర్లను కలిగి ఉన్న ఒక రికార్డింగ్ టోపీని మీరు ధరించాల్సి ఉంటుంది. అవి మీ మెదడు తరంగాలను/రక్తంలో ఆక్సిజన్ నిలవల మార్పును రికార్డు చేస్తాయి. దీనికి సుమారు 60 నిమిషాల సమయం పడుతుంది. ఇది ఏ మాత్రం ప్రమాదం లేని ప్రక్రియ, మీరు ప్రశాంతంగా ఒక గదిలో కూర్చునికదలకుండా ఉంటే సరిపోతుంది లేదా కొన్ని అంశాలకు స్పందిస్తే సరిపోతుంది. ఒకవేళ అవసరం అయితే పరిశోధన నిర్వహించే వ్యక్తి నాణ్యమైన సంకేతాల కోసం మీ జుట్టును కొంచెం అటూ ఇటూ కదిపాల్సిన అవసరం ఉంటుంది.

పరిశోధన జరుగుతున్న సమయంలో మిమ్మల్ని కదలకుండా కూర్చోమని చెబుతారు లేదా స్పందనలు సృష్టించడానికి ఏవైనా శబ్దాలు వినమని లేదా వీడియోలు చూడమని చెబుతారు. ఈ పరీక్షల కోసం వచ్చేటప్పుడు మీరు శుభ్రంగా తలస్నానం చేసి, జుట్టుని పూర్తిగా ఆరబెట్టుకుని రావాలి.

క్రింద పొందుపరిచిన నిర్ధారణ పరీక్షలు, మీరు పాల్గొన్న సమయంలో మీ నుంచి 15 మిల్లీలీటర్ల రక్త నమూనాను సేకరిస్తాము. ఈ ప్రక్రియలో మీకు లాంటి హానికర జబ్బులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాము.

తరువాత నిర్వహించే క్రమబద్ధమైన నిర్ధారణ పరీక్షల కోసం మిమ్మల్ని రావలసిందిగా కోరే అవకాశం ఉంది.(అధ్యయనం కొనసాగుతున్న కాలంలో కనీసం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రావాలి. వచ్చిన ప్రతిసారి 3-6 గంటలు గడపాల్సి ఉంటుంది): అలాగే కొన్ని పరీక్షలను(వైద్యపరమైన ఇంటర్వ్యూలు, జీవరసాయన మరియు స్కానింగ్ లు) వచ్చినప్పుడు మళ్ళ ఒకసారి నిర్వహిస్తాం. ప్రత్యేకించి నియమించిన వైద్య బృందం ప్రతి 6 నెలలకు ఒకసారి మిమ్మల్ని సంప్రదించి, పరిస్థితుల్లో ఏవైనా మార్పులు వచ్చాయో లేదో తెలుసుకుటుంది. మీ వైద్య అవసరాలకు వారు అందుబాటులో ఉంటారు. మీరు కోరుకున్నప్పుడు ఈ ఒప్పందాన్ని రద్దుచేసుకోవచ్చు. అది మీ చికిత్సపై ఎలాంటి ప్రభావం చూపదు.

### రక్తం నమూనాలను ఇవ్వడం వల్ల కలగడానికి ఆస్కారం ఉన్న దుష్ప్రభావాలు మరియు హాని?

సూది గుచ్చిన ప్రదేశంలో కాస్త రక్తం కారడం/మంటపుట్టడం లాంటి చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తొచ్చు. కొంత మందికి మాత్రం కళ్ళు తిరుగుతున్నట్టుగా లేదా స్పృహ తప్పుతున్నట్టుగా అనిపించొచ్చు. సూది గుచ్చిన చోట చర్మ వ్యాధులు సోకడం అనేది చాలా అరుదుగా జరుగుతుంది. అయితే ప్రాణానికి హానికరమైన సమస్యలేవీ తలెత్తవు. ఈ అధ్యయనం కోసం తీసుకుంటున్న రక్త నమూనా సేకరణ ప్రక్రియ కూడా మామూలు రక్త పరీక్షల్లో సేకరించే విధంగానే జరుగుతుంది. చాలా తక్కువ పరిమాణంలోనే రక్తాన్ని సేకరిస్తాం కాబట్టి రక్తహీనత లాంటి ఆరోగ్యపరమైన సమస్యలు చోటుచేసుకోవు.

ఎమ్ఆర్ఐ: స్కానర్ లో పెట్టినపుడు చాలా అరుదుగా కొంత మంది ఆందోళనకు గురవుతారు. స్కానింగ్ ప్రక్రియ జరుగుతున్నప్పుడు మీకు ఏదైనా అసౌకర్యంగా అనిపిస్తే దయచేసి మాకు తెలియజేయండి మిమ్మల్ని స్కానర్ లో నుంచి బయటకు తీస్తాం.

ఎలక్ట్రోఫిజియాలజీ: ఈ పరీక్షల్లో పాల్గొనడం వల్ల కొంత మంది బాగా అలసిపోవడానికి అవకాశం కూడా ఉంది. దీన్ని అధిగమించడానికి మూడు ఎలక్ట్రోఫిజియలాజికల్ పరీక్షలకు మధ్య మధ్యలో తగినంత విశ్రాంతి సమయాన్ని మీకు కేటాయిస్తాము.

### ఏదైనా తప్పు జరిగితే పరిస్థితి ఏంటి?

హాస్పిటల్ నుంచి బయటకు వచ్చిన తరువాత అంటు వ్యాధిలాంటివి ఏవైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురైతే దయచేసి అధ్యయనం నిర్వహిస్తున్న డాక్టర్‌ను సంప్రదిస్తే మీకు సరైన సూచనలు ఇస్తారు. అధ్యయనం నిర్వహించిన విధానంపై మీకేమైనా ఫిర్యాదులు ఉంటే అధ్యయనం నిర్వహిస్తున్న డాక్టర్‌తో చర్చించండి లేదా హాస్పిటల్ లోని ఫిర్యాదుల విభాగాన్ని సంప్రదించాలనుకుంటే వెంటనే ఆ పని చేయండి.

### నా రికార్డు లను ఎవరెవరు చూస్తా రు? ఒకవేళ నేను దీనిలో పాల్గొ ంటున్న విషయం ఎవరికి తెలుస్తు ంది?

మా బృందంలోని ప్రధాన పరిశోధకులకు మాత్రమే తెలిసేలాగా సమాచారం అంతా ఏకీకృత గుర్తింపు సంఖ్యతో కోడ్ చేసి ఉంటుం ది. రికార్డు లకు సంబంధించిన అన్ని పత్రా ల్లో నూ ఈ కోడ్‌ను మాత్రమే సూచిస్తా రు. కాబట్టి మీ వివరాలు వరికీ తెలియవు. చట్టపరంగా సమర్థ అధికారాలు కలిగినవారు అడిగితే తప్ప బయటికిరావు. హాస్పిటల్ బయట గానీ లేదా అధ్యయనానికి సంబం ధించిన రిపోర్టు ల్లో గానీ మీ పేరు క్కడా కనిపించదు. మీరు ఈ పరిశోధన అధ్యయనంలో

పాల్గొంటున్నారని మీ కుటుంబ డాక్టరుకు తెలియపరచాలన్నా అది మీ అనుమతితోనే జరుగుతుంది.

ఈ అధ్యయనంలో సేకరించిన సమాచారమంతా గోప్యంగా ఉంటుంది. దీనిలో పాల్గొన్నా వారి వ్యక్తిగత వివరాలు బయటకి తెలియవు.

**నా దగ్గర సేకరించిన రక్త నమూనాలు, ఇతర పరిశోధన సమాచారంతో ఏం చేస్తా రు?**

రక్త నమూనపై కొన్ని(రక్తకణాల సంఖ్య, జీవరసాయన మార్పులు, రోగనిరోధక ప్రమాణాలు, ఇతర పరీక్షలు) పరీక్షలు జరుగుతాయి.

ఆ రక్త నమూనాను టిష్యూ కల్చర్ సదుపాయం ఉన్న నిమ్హాన్స్‌కి తరలిస్తారు. అక్కడే పరీక్షలు జరుగుతాయి. సేకరించిన జన్యు పదార్థాన్ని మరియు కణాలను అభివృద్ధి చేస్తారు. ఆ శాంపిల్‌కి ఏకీకృత గుర్తింపు సంఖ్యను ఇస్తారు. మీ శాంపిల్ పై లేబులు వేయడానికి దానిని ఉపయోగిస్తారు. అంతేకాకుండా వివరాలను రహస్యంగా మరియు ఎవరికీ తెలియనీయకుండా ఉంచడానికి అది ఉపయోగపడుతుంది.

ఈ కణాలు సాధారణంగా లింఫోబ్లాస్టాయిడ్ కణజాలాలను అభివృద్ధి చేస్తాయి . మేం చేసే అధ్యయనాలకు మరియు నియోజిత విద్యావ సరాలకు అలాగే మనదేశం లేదా విదేశాల్లోని వాణిజ్య భాగస్వాములకు పరీక్షల కోసం అవసరమైనప్పుడు వాటిని ఐపిఎస్ కణాలుగా మ ారుస్తాము. ఈ కణాలను రక్షణ సదుపాయాలున్న టిష్యూ కల్చర్ కేంద్రాలైన నిమ్ హాన్స్ మరియు ఎన్ సీబిఎస్ లలో నిలువచేస్తారు. నిలువ చేసిన కణాలను అధ్యయనంలో పొందు పరిచిన పరీక్షలకే కాకుండా సరైన నైతిక ఆమోదం పొంది భవిష్యత్తు పరిశోధనలకు క ూడా ఉపయోగిస్తారు. దీనిలో భాగంగా కణాలు వేరే రకాల కణజాలంగా మార్చడం లేదా కణాల్లోని ప్రత్యేకించిన జన్యు పరమైన/జీవరసాయన ప్రమాణాలు మార్పు ఉంటుంది.

జీవ పదార్థాలు గానీ లేదా వ్యక్తిగత గుర్తింపు లేని ఇతర పరిశోధన సమాచారం(ఉదా: బ్రెయిన్ ఇమేజింగ్, ఎలక్ట్రోఫిజియాలజీ)లను భవిష్యత్తులో తలెత్తే కొత్త రకాల పరిశోధనల కోసం బహుశా ఇతర భాగస్వాములు/ శాస్త్రవేత్తలతో పంచుకునే అవకాశం ఉంటుం ది. ఈ పదార్థాల వినియోగం గురించి ఎటువంటి నిర్ణయమైనా తీసుకునే అధికారం నిమ్ హాన్స్ మరియు ఎన్ సీబిఎస్ ల నుంచి నియమితులైన సీనియర్ డాక్టర్లు మరియు శాస్త్రవేత్త లతో కూడిన యాజమాన్య మండలి ఆధీనంలో ఉంటుంది. ఈ పరిశోధనల ఫలితాల వల్ల ఆర్థికంగా మీకు ఎటువంటి ప్రతిఫలం ఉండదు.(ఉదా: ఒకవేళ ఈ పరిశోధనల ఫలితంగా ఒక కొత్త చికిత్స వాణిజ్య పరంగా అభివృద్ధి జరగడం).

**నా డిఎన్ఏ విశ్లేషించడబడుతుందా?**

అవును, జన్యు సంబంధమైన పరీక్షల కోసం మీ డిఎన్ఏ విశ్లేషించబడుతుంది.

**మీకు మా కుటుంబ సభ్యుల్లో ఎవరి దగ్గరి నుంచైనా రక్త నమూనాలు అవసరమా?**

అధ్యయనం ద్వారా వచ్చే పరిజ్ఞా నాన్ని విస్తృతీకరించేందుకు మీ రక్త సంబంధీకులు అంటే తల్లిదండ్రు లు లేదా తోబుట్టు వుల

నుంచి రక్త నమూనాష్యత్తు లో వారిని సంప్రదించే అవసరం ఉన్న పక్ష ంలో మీ

అనుమతిని కోరతాం.

**రక్త నమూనా మరియు వివరాలు ఇచ్చిన తరువాత నేను చేయవలసిందేమిటి?**

ఇది పూర్తిగా పరిశోధనకు సంబంధించిన అధ్యయనం. తదనంతర పరీక్షల కోసం మిమ్మల్ని ప్రతి రెండేళ్ళకు ఒకసారి తరచుగా సంప్రదించి మళ్ళీ పరీక్షలు(వైద్యపరమైన ఇంటర్వ్యూలు, జీవరసాయన పరీక్షలు మరియు స్కానింగ్ లు) నిర్వహిస్తాం. ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించే బృందంలో మిమ్మల్ని చేర్చినట్టయితే ఆ విషయాన్ని మీరు అధ్యయం కోసం నమోదు చేసుకునే సమయంలో తెలియజేస్తాం. ప్రతిసారి శాంపిల్స్ ఇవ్వడం/ఇంటర్వ్యూలకు సమయం కేటాయించడం విషయంలో మీకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. .

**పరిశోధనలో వచ్చిన ఫలితాలతో ఏం చేస్తా రు?**

ఈ అధ్యయనాన్ని సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురించురించే అవకాశం ఉంది. అలాగే ఈ ఫలితాలను వైజ్ఞానిక సదస్సుల్లో కూడా ప్రదర్శిస్తారు. ఫలితాలను ప్రచురించినప్పటికీ దానిలో మీ వివరాలేవీ బయటపెట్టరు. మీ వ్యక్తిగత వివరాలను ఎప్పుడూ రహస్యంగానే ఉంచుతారు.

**ఈ అధ్యయనాన్ని ఎవరు నిర్వహిస్తు న్నారు?**

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్(నిమ్‌హాన్స్)కి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రీ మరియు నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్(ఎన్‌సీబిఎస్) కలిసి సంయుక్తంగా ఈ పరిశోధనను నిర్వహిస్తున్నాయి. భారత ప్రభుత్వానికి చెందిన డిపార్ట్ మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ దీనికి కావలసిన నిధులను అందిస్తోంది. మీ దగ్గరకు వచ్చే డాక్టరుకు గానీ స్థానిక వైద్యులకు గానీ లేదా పరిశోధకులకు గానీ ఎలాంటి వ్యక్తిగత జీతాలు ఉండవు. సంజీవ్ జైన్, మ్యాథ్యూ వార్గీజ్(నిమ్‌హాన్స్ నుంచి) మరియు మిత్రదాస్ పానికర్, డాక్టర్. రఘు పాడిన్జాట్(ఎన్‌సీబిఎస్ నుంచి)లు ఈ పరిశోధనను పర్యవేక్షిస్తారు. వీరితో పాటు ఆ రెండు సంస్థలకు చెందిన ఇతరు ఉద్యోగులు సహాయకులుగా పనిచేస్తారు

**ఈ అధ్యయనాన్ని ఎవరు సమీక్షించారు?**

నిమ్‌హాన్స్‌కి మరియు ఎన్‌సీబిఎస్ కి చెందిన ఎథిక్స్ కమిటీ చేత ఈ అధ్యయనం ఆమోదించబడింది.

**ఈ అధ్యయనానికి సంబంధించి మరింత సమాచారం పొందాలనుకుంటే**

**దయచేసి సంప్రదించండి**:

పనివేళల్లో మాత్రమే:

- ప్రొఫెసర్. సంజీవ్ జైన్ (08026995262/9480829467)
- ప్రొఫెసర్. మ్యాథ్యూ వార్గీజ్ (08026995241/9480829468)
- నిమ్‌హాన్స్ ఇనిస్టిట్యూట్ ఎథిక్స్ బోర్డ్ కి చెందిన మెంబర్ సెక్రటరీ (080-26995569)

ఈ సమాచారాన్ని చదవడానికి సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు. ఈ అధ్యయనంలో పాల్గొనాలని మీరు నిర్ణయిం చుకున్నట్టయితే సమాచారం కోసం ఈ కరపత్రం కాపీని మీకు ఇస్తా రు.

## సమాచార అంగీకార పత్రం

**అధ్యయనం శీర్షిక** : మూల కణాలను ఉపయోగించి మెదడుకు కలిగే వైకల్యాలను త్వరితగతిన పరిశోధించే కార్యక్రమం: వైద్య చికిత్సను మరియు మౌలిక విజ్ఞానశాస్త్రాన్ని అనుసంధానం చేసే కేంద్రం.

పాల్గొనేవారి పేరు:

పాల్గొనేవారి ఇంటిపేరు: ___

కుటుంబ సభ్యులు: _ __

అధ్యయనం ఐడీ నంబరు :-

1. పైన చెప్పిన అధ్యయనం కోసం సమాచార అంగీకార పత్రాన్ని నేను పూర్తిగా చదివి అర్థం చేసుకున్నానని నిర్ధారిస్తున్నాను. అలాగే సందేహాలు తీర్చుకునే అవకాశం కూడా నాకు ఉంది.
2. ఈ అధ్యయనంలో నా భాగస్వామ్యం అనేది స్వచ్ఛందమే అని నేను అర్థం చేసుకున్నాను. అలాగే నా ఆరోగ్య పరిరక్షణ లేదా చట్టపరమైన హక్కుల మీద ప్రభావం పడకుండా కారణం చెప్పకుండానే ఏ సమయంలోనైనా దీనిలోంచి వైదొలిగే స్వాతంత్ర్యం నాకు ఉందని తెలుసుకున్నాను.
3. ఈ అధ్యయనాన్ని నిర్వహించే వ్యక్తి, అతని పర్యవేక్షణలో పనిచేసే ఇతరులు, ఎథిక్స్ కమిటీ, నియంత్రణాధికారులు నా యొక్క వైద్యపరమైన నివేదికలను చూడ్డానికి నా అనుమతి అవసరరం లేదని అర్థం చేసుకున్నాను. ఒకవేళ నేను అధ్యయనం నుంచి తప్పుకున్నా సరే, ఇది ప్రస్తుత అధ్యయనానికి అలాగే భవిష్యత్తులో జరగబోయే పరిశోధనలకు కూడా వర్తిస్తుంది. అందుకు అనుమతించడానికి నాకు సమ్మతమే. అన్యులకు గానీ లేదా ప్రచురణకు

విడుదల చేసిన సమాచారంలో గానీ నా వ్యక్తిగత సమాచారం బహిర్గతం అవ్వదు అని నేను అర్థం చేసుకున్నాను.

4. ఈ అధ్యయనం ద్వారా వచ్చిన సమాచారం లేదా ఫలితాలను కేవలం శాస్త్రీయమైన ప్రయోజనాలకు ఉపయోగించడాన్ని నేను అంగీకరిస్తున్నాను.
5. పైన చెప్పిన అధ్యయనంలో పాల్గొనడానికి నేను అంగీకరిస్తున్నాను.

| | |
|---|---|
| ______________________ | ______________________ |
| పరిశోధకుని సంతకం | పాల్గొంటున్న వారి సంతకం |
| ______________________ | ______________________ |
| పరిశోధకుని పేరు | పాల్గొంటున్న వారి పేరు |
| ______________________ | ______________________ |
| తేదీ | తేదీ |
| ______________________ | ______________________ |
| సాక్షి సంతకం | బంధువు సంతకం( అందుబాటులో ఉంటే) |
| ______________________ | ______________________ |
| సాక్షి పేరు | బంధువు పేరు (బంధుత్వం) |
| ______________________ | ______________________ |
| తేదీ | తేదీ |

| సంప్రదించే వివరాలు | |
|---|---|
| పాల్గొనే వ్యక్తి | |
| సాక్షి ( అవసరం అయితే) | |
| బంధువు ( అవసరం అయితే) | |